## 25. శ్రీమతి కనపర్తి వరలక్ష్మమ్మ

జాతీయోద్యమ ప్రభావంతో, గాంధీ యుగం స్ఫూర్తితో స్త్రీలలో కలిగిన చైతన్యానికి అద్దం పట్టే కథలు రచించిన వారిలో కనుపర్తి వరలక్ష్మమ్మ గారు పేర్కొనదగినవారు. కనుపర్తి వరలక్ష్మమ్మ గారు 1950కి ముందు భారతి, గృహలక్ష్మి లాంటి పత్రికల్లో ఎన్నో కథలు రచించారు. ఖద్దరు ఉద్యమం స్త్రీలను చైతన్యవంతం చేసి ,వారి సమస్యలను ఎలా పరిష్కరించిందో చెప్పే కథలు "అయిదు మాసములు ఇరువది దినములు", "కుటీర లక్ష్మి కథలు". అవి నేటికీ ఎంతో ఆసక్తిని కలిగిస్తాయి

ఆధునికాంధ్ర స్త్రీ వాఙ్మయంలో శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ గారు జాతీయ భాషలో రచనలు చేశారు. శ్రీమతి వరలక్ష్మమ్మగారు 6-10-1986 న శ్రీ పాలపర్తి శేషయ్య, శ్రీమతి హనుమాయమ్మ గార్లకు బాపట్ల లో జన్మించారు. స్త్రీ విద్యకు వ్యతిరేకత ఉన్న కాలంలో ఈమె ధైర్యసాహసాలతో విద్యనభ్యసించి రచనలు చేసి, సేవా సంస్థలు స్థాపించి, సమాజ సేవ చేశారు. ఈమె రచించిన **శారదలేఖలు** మిక్కిలి ప్రాచుర్యాన్ని పొందాయి. శ్రీ వింజమూరి వెంకట రత్నమ్మ గారిచే

నిర్వహించబడిన అనసూయ పత్రికలో ఈమె రచించిన కథలు వ్యాసాలు ప్రచురించబడ్డాయి.

"పెన్షను పుచ్చుకున్ననాటి రాత్రి" ఈమె కథలలో ప్రసిద్ధమైన కథ. స్త్రీ అభ్యుదయాన్ని కాంక్షించే భావాలు ఈమె రచనల్లో చహోటుచేసుకున్నాయి గద్యం ,పద్యం, గేయం, ద్విపద అనేవి వీరి కలం నుండి వెలువడినప్పటికీ ,వరలక్ష్మమ్మ గారు వచన రచనలోనే స్వేచ్ఛగా విహరించారని పలువురు విమర్శకులు పేర్కొన్నారు.

తెలుగు నుడికారం, జాతీయాలు వీరి రచనల్లో ఎక్కువగా కనిపిస్తాయి. ఈమె రచించిన వ్యాసాలు ఆంధ్ర సరస్వతికి అమూల్య ఆభరణాలని పేర్కొనవచ్చు. వరలక్ష్మమ్మ గారి రచనలలో మా చెట్టు నీడలు అనే పేరుతో రచించబడిన కాలం రచన పేర్కొనబడినది. ఇది ఆంధ్ర పత్రిక ,వారపత్రిక లో ప్రచురించబడింది. దీనిలో  స్త్రీ విద్య, , సంస్కృతి మొదలైన అంశాలు చర్చించబడ్డాయి.

వరలక్ష్మమ్మగారు మహిళా ఉద్యమాలకు తమ రచనల ద్వారా చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారు. ఈమె 1978 ఆగస్టు 13న స్వర్గస్తులయ్యారు. ఈ తరం రచయిత్రులు మార్గదర్శకంగా

స్వీకరించదగిన ఆదర్శ రచయిత్రిగా, తెలుగు సాహిత్య చరిత్రలో గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారు.